“ఫాతిహతిల్ కితాబ్” (అంటే సూరహ్ అల్ ఫాతిహా) పఠించని వాని సలాహ్ (నమాజు) కాదు” (అనగా చెల్లదు, స్వీకారయోగ్యము కాదు)

ఉబాదహ్ ఇబ్న్ సామిత్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “ఫాతిహతిల్ కితాబ్” (అంటే సూరహ్ అల్ ఫాతిహా) పఠించని వాని
సలాహ్ (నమాజు) కాదు” (అనగా చెల్లదు, స్వీకారయోగ్యము కాదు).
[దృఢమైనది] [ముత్తఫిఖ్ అలైహి]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా స్పష్టం చేస్తున్నారు: సూరతుల్ ఫాతిహా పఠించబడని సలాహ్ (నమాజు) సరియైనది కాదు; ఎందుకంటే ప్రతి రకాతులో సూరతుల్ ఫాతిహా పఠించుట సలాహ్ యొక్క అర్కాన్’లలో ఒక రుక్న్ (మూలస్థంభాలలో ఒక మూలస్థంభము).

https://sunnah.global/hadeeth/te/show/5378